సికింద్రాబాద్‌లో బీఆర్‌ఎస్‌దే గెలుపు

సంజయ్, బీఆర్ ఎస్ ఎస్సీసెల్ మాజీ అధ్యక్షుడు

మెహిదీపట్నం ఏప్రిల్ 15: లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాన్ని బీఆర్‌ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని నాంపల్లి నియోజకవర్గ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, హైదరాబాద్ ఎస్సీసెల్ మాజీ అధ్యక్షుడు సి.సంజయ్ అన్నారు. సోమవారం ఆయన మెహిదీపట్నంలో మాట్లాడుతూ.. సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని జూబ్లీ హిల్స్, సనత్ నగర్, అంబర్‌పేట్, సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారని అన్నారు. అంతేకాకుండా నాంపల్లి నియోజకవర్గంలో మైనార్టీలు మొత్తం బీఆర్‌ఎస్ వైపు ఉన్నారని తెలిపారు. దీంతో ఎంపీగా పద్మారావు గెలుపు ఖాయం అని పేర్కొన్నారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

గోల్నాక డివిజన్ తులసీరాంనగర్ లంకలో డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ దూసరి లావణ్య ఆదేశాలతో సోమవారం సమస్యను బీఆర్‌ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి మ్యాన్‌హోల్లో పేరుకు పోయిన వ్యర్థాలను శుభ్రం చేయించి సమస్య పరిష్కరించారు. – గోల్నాక

కాంగ్రెస్ సికింద్రాబాద్ లోక్‌సభ ఇన్‌చార్జిగా సాయినితీశ్‌గౌడ్

అంబర్‌పేట, ఏప్రిల్ 15: కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ ఇన్‌చార్జిగా నల్లకుంట డివిజన్‌కు చెందిన ఆ పార్టీ రాష్ట్ర ఓబీసీ విభాగం కో–ఆర్డినేటర్ ఎం.సాయినితీశ్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఓబీసీ విభాగం చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సాయినితీశ్‌గౌడ్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ లోక్‌సభలో కాంగ్రెస్ గెలుపుకోసం పనిచేస్తానని తెలిపారు.

కార్వాన్‌లో బీజేపీ అభ్యర్థి ప్రచారం

కార్వాన్ నియోజకవర్గంలో హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జియాగూడ, కార్వాన్ డివిజన్లలో లోక్‌సభ కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి, కార్వాన్ ఇన్‌చార్జి టి.అమర్‌సింగ్‌లతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. – మెహిదీపట్నం /కార్వాన్

పద్మారావుగౌడ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

అంబర్‌పేట డివిజన్ బూత్‌స్థాయి బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ గోల్నాక, ఏప్రిల్ 15: సికాంద్రాబాద్ లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. సోమవారం ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో అంబర్‌పేట డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డివిజన్ బూత్‌స్థాయి సమావేశానికి స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్‌తో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ విస్తృతంగా ప్రచారం చేసి పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. డివిజన్ బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి జాఫర్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

పద్మారావు గెలుపు కోసం కృషిచేయాలి..

బీఆర్‌ఎస్ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ అధ్యక్షతన ఓ హోటల్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇందులో కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి, డీపీరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన విధంగానే లోక్‌సభ ఎన్నికల్లోనూ కార్యకర్తలు, నాయకులు పని చేయాలని కోరారు.

పద్మారావుగౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం

భోలక్‌పూర్‌లోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న ముఠా జైసింహ

కవాడిగూడ, ఏప్రిల్ 15: సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని బీఆర్‌ఎస్ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. సోమవారం భోలక్‌పూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లను అభ్యర్థిస్తామని పేర్కొన్నారు. భోలక్‌పూర్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, మాజీ అధ్యక్షుడు మహ్మద్‌అలీ, బింగి నవీన్‌కుమార్, ఎ.శంకర్‌గౌడ్, శ్రీకాంత్‌ముదిరాజ్, ఉమాకాంత్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

శ్రీరామనవమి శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 15: శ్రీరామ నవమి శోభాయాత్రను ప్రశాంత వాతావరణం నిర్వహించుకునేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం బేగంబజార్ ఛత్రి నుంచి సుల్తాన్‌బజార్ హనుమాన్ వ్యాయామ శాల వరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అనంతరం హనుమాన్ వ్యాయామశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శోభాయాత్ర అనంతరం నిర్వహించే సభా ప్రాంగణమైన హనుమాన్ వ్యాయామశాలలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ ఏడాది శోభాయాత్ర కోఠి ఆంధ్రాబ్యాంకు చౌరస్తా వద్ద ముగుస్తుందని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. సుమారు 700 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్, సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్‌రావు, నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐలు కిరణ్‌కుమార్‌రెడ్డి, నరేశ్, శ్వేత, మధుసూదన్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్

● కాచిగూడ ఏసీపీ రఘు

బతుకమ్మకుంటలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న అంబర్‌పేట పోలీసులు

గోల్నాక, ఏప్రిల్ 15: శాంతిభద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు కాచిగూడ ఏసీపీ రఘు తెలిపారు. సోమవారం అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ నేతృత్వంలో బతుకమ్మకుంటలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ మాట్లాడుతూ.. ప్రజల్లో మేమున్నామనే భరోసా కల్పించేందుకే సెర్చ్ నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అంబర్‌పేట డీఐ మల్లేశ్వరి, ఎస్సైలు విజయ్, భానుప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాసులు, కాచిగూడ ఎస్సై నరేశ్ పాల్గొన్నారు.

నృత్యగురువులకు ఉగాది పురస్కారాలు

పురస్కారాలను అందజేసిన ఎస్పీ రామదాస్ తేజావత్, కొలకలూరి ఇనాక్

ముషీరాబాద్, ఏప్రిల్ 15: మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో సంగీత నాట్య గురువులు, నృత్యకారులకు ఉగాది బాల పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమంలో పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్ ముఖ్యఅతిథులుగా పాల్గొని నాట్య గురువులు, నృత్యకారులకు పురస్కారాలను అందచేశారు. కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, పసుమర్తి శేషుబాబు, ధన్‌రాజ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో వేసవి సంగీత శిక్షణ

వసుధామూర్తి

అంబర్‌పేట, ఏప్రిల్ 15: నల్లకుంటలోని శ్రీసాయి శృతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని ఆన్‌లైన్‌లో సంగీతంపై అవగాహన కల్పించుటకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ వసుధామూర్తి తెలిపారు. గాత్రము(ఓకల్)లో వివిధ వాగ్గేయకారుల కీర్తనలతో పాటు భజన్స్, ప్రైవేటు భక్తి గీతాల్లో కూడా శిక్షణ ఇస్తున్నామని ప్రిన్సిపాల్, ఆల్‌ఇండియా రేడియో, టీవీ కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణమూర్తి చెప్పారు. ఏప్రిల్ 22 నుంచి మే 24 వరకు ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, ఐదేండ్ల నుంచి 14 సంవత్సరాల పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఉంటుందని తెలిపారు. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు 16 సంవత్సరాల పైబడిన వారికి శిక్షణ ఉంటుందని అన్నారు. అలాగే సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు కీబోర్డు(పియానో/హార్మోనియం)లో కూడా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. వివరాల కోసం 83749 27736లో సంప్రదించాలని కోరారు.

ఆకట్టుకున్న అర్ధనారీశ్వరం..

తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, హరినామయి నృత్యాలయ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రవీంద్రభారతిలో అర్ధనారీశ్వరం కూచిపూడి నాట్యప్రదర్శన నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహిత డా.భాగవతుల సేతురాం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ మహిపాల్, మధులత, కళాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. – రవీంద్రభారతి

లాడ్జిల్లో నిబంధనలు పాటించాలి..

లాడ్జిల్లో సీసీ కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని చిక్కడపల్లి డివిజన్ ఏసీపీ ఎల్.రమేశ్ లాడ్జ్ యాజమానులను ఆదేశించారు. సోమవారం చిక్కడపల్లి డివిజన్ పరిధిలో యాజమానులు, మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ.. ముఖ్యంగా ఎన్నిల కోడ్ నిబంధనలు పాటించాలని సూచించారు. విజిటర్స్ ఐడీ కార్డులు, క్రాస్ వెరిఫికేషన్, భద్రత, చట్టపరమైన సూచనలు చేశారు. సమావేశంలో చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ సీతయ్య, ఎస్సై నాగరాజు పాల్గొన్నారు. – చిక్కడపల్లి

లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచాలి

● అడిషనల్ కలెక్టర్, ఆర్వో హేమంత కేశవ్ పాటిల్

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్, ఆర్వో హేమంత కేశవ్ పాటిల్

మెహిదీపట్నం, ఏప్రిల్ 15: లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. సోమవారం మల్లేపల్లి ప్రియా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో పోలింగ్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వచ్చేలా వారిలో చైతన్యం తేవడానికి కృషి చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సమావేశంలో నాంపల్లి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి లావణ్య, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జ్యోతి పాల్గొన్నారు.

వీఎస్‌టీ తరలింపును నిరసిస్తూ ధర్నా


వీఎస్‌టీ కంపెనీ గేటు వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

ముషీరాబాద్, ఏప్రిల్ 15: వీఎస్‌టీ కంపెనీ కార్మికులకు ఎటువంటి బెనిఫిట్స్, ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా పరిశ్రమను తుప్రాన్‌కు తరలించడం అన్యాయమని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్డీ చంద్రశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ యాజమాన్యం, యూనియన్లు కుమ్మక్కై కార్మిక చట్టాలకు విరుద్ధంగా వీఎస్‌టీని తరలిస్తున్నారని ఆరోపించారు. సోమవారం కంపెనీ గేటు వద్ద వీఎస్‌టీ వర్కర్స్ ఐఎన్‌టీయూసీ విభాగం కార్మిక నాయకులు కె.రాజు, డి.పాల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కంపెనీ తూప్రాన్‌కు తరలించడంతో కార్మికులు వంద కిలోమీటర్లు వెళ్లి ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కార్మికులకు ఆరు ఇంక్రిమెంట్లు, బెనిఫిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉగాది పురస్కార ప్రదానోత్సవం..

రాగ సప్తస్వరం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి గానసభలో డాక్టర్ జ్యోత్స్నకు రాగ సప్తస్వరం24 ఉగాది పురస్కార ప్రదానోత్సవం జరిగింది. దూరదర్శన్ మాజీ అదనపు డైరెక్టర్ జనరల్ అనంత పద్మనాభరావు పాల్గొని పురస్కారాన్ని అందించి సత్కరించగా స్వరమంగళగౌరి, శ్రీమణి, రాజ్యలక్ష్మి, అరుణకుమారి, కుసుమ, అలివేణి కస్తూరి, కాంతికృష్ణ, అహల్య పాల్గొన్నారు. – ముషీరాబాద్

నేడు బిరుదురాజు రామరాజు జయంతి

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 15: శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆధ్వర్యంలో 16న మంగళవారం సాయంత్రం జానపద సాహిత్యోద్ధారకుడు డాక్టర్ బిరుదురాజు రామరాజు 99వ శతజయంతి సభ నిర్వహిస్తున్నట్లు భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి.ఉదయవర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బిరుదురాజు రామరాజు స్మారక పరిశోధక పురస్కారాన్ని విద్యావేత్త డాక్టర్ కంచి విజయలక్ష్మికి ప్రదానం చేసి సత్కరించనున్నట్లు వెల్లడించారు.

20న సింగాపూర్‌లో మహిళా సదస్సు

రవీంద్రభారతి, ఏప్రిల్ 15: యునైటెడ్ నేషన్స్, యునిసెఫ్, యునెస్కో సహకారంతో ఇంటిగ్రేటెడ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డీఏ) సింగపూర్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సును నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు పి.వినయ్‌కుమార్ తెలిపారు. ఇండియా నుంచి పలువురు మహిళా ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. ఈనెల 19న సదస్సులో పాల్గొనేందుకు వెళుతున్నట్లు తెలిపారు.

సన్మానం..

తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్‌ను సన్మానించారు. అమెరికా వెళ్తున్న సందర్భంగా పాతబస్తీ శాంతి సంక్షేమ సంఘం దక్షిణ మండలం కార్యనిర్వాహక అధ్యక్షుడు జె.రామరాజు, నగర సైన్స్ ప్రభుత్వ అధికారి సి.ధర్మేందర్‌రావు, పీసీసీ నేత కాశముని శ్యాంరావుముదిరాజ్, పి.మహేశ్ సన్మానించారు. – అబిడ్స్

అభరణాలు, నగదు చోరీ

కాచిగూడ, ఏప్రిల్ 15: కాచిగూడ రైల్వే స్టేషన్‌లో బంగారు అభరణాలు, నగదు చోరీ అయ్యాయి. రైల్వే ఇన్‌స్పెక్టర్ యల్లప్ప వివరాల ప్రకారం.. చిత్తూరుకు చెందిన సుబ్రమణ్యం భార్య భువన(55)సోమవారం కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం–1లో రైలు దిగి కుటుంబ సభ్యుల కోసం వేచిచూస్తుంది. ఇదే అదునుగా భావించిన గుర్తుతెలియని వ్యక్తులు భువన బ్యాగులో ఉన్న 3 తులాల బంగారు అభరణాలు, రూ.6 వేలు, ఖరీదైన సెల్‌ఫోన్ తీసుకొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ బీజీ ప్రసాద్‌రావు తెలిపారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తా

టీఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్

డైరీని ఆవిష్కరిస్తున్న టీఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్, ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌రెడ్డి తదితరులు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 15: వైద్య ఆరోగ్య శాఖలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ఎన్నికల కోడ్ ముగియగానే ప్రభుత్వంతో చర్చించి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అన్నారు. సోమవారం టీఎన్జీవో మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం డైరీని ఆయన ఆవిష్కరించారు. టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు నరేందర్, టీఎన్జీవో కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు కొండల్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి శైలజ, నగర శాఖ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ, కార్యవర్గ సభ్యురాలు అనురాధ, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఇ.కిరణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు హరినాథ్, రాష్ట్ర కోశాధికారి విష్ణుమూర్తి, నాయకులు నర్సింహారెడ్డి, రాజేందర్, వెంకటరమణ, శివశంకర్, భాస్కర్, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మేల్ నర్సింగ్ అధికారులకు అవకాశం కల్పించాలి

డీఎంఈ శ్రీవాణికి వినతిపత్రం ఇస్తున్న యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రతినిధులు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 15: నర్సింగ్ లెక్చరర్ పోస్టుల భర్తీలో మేల్ నర్సింగ్ అధికారులకు అవకాశం కల్పించాలని తెలంగాణ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొందుగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం యూనియన్ ప్రతినిధులతో కలిసి ఆయన వైద్య విద్యా సంచాలకులు డాక్టర్ శ్రీవాణికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నర్సింగ్ లెక్చరర్ పోస్టుల భర్తీలో కేవలం మహిళా నర్సింగ్ ఆఫీసర్లను భర్తీ చేసే విధంగా పాత జీవోలు ఉన్నాయని వాటిని సవరించి, ప్రమోషన్లలో ఎమ్మెస్సీ పూర్తిచేసిన మేల్ నర్సింగ్ అధికారులకు అవకాశం కల్పించాలని అన్నారు. యూనియన్ హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు కె.వేణుగోపాల్ గౌడ్, నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాపోలు శేఖర్, కొర్ర వినోద్, రవికుమార్ నేనావత్, బి.రవి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సీనియర్ నేత పండరీనాథ్ మృతి

● నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, ఏప్రిల్ 15: బీఆర్‌ఎస్ వ్యవస్థాపక నేత కేఎల్ పండరీనాథ్ (పాండు) (72) సోమవారం అనారోగ్యంతో భోలక్‌పూర్‌లోని ఆయన నివాసంలో మృతిచెందారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు బీఆర్‌ఎస్ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పాండు మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు ముఠా జైసింహ, సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్‌అలీ, బింగి నవీన్, బీజేపీ నేత తుమ్మల ప్రపుల్‌రాంరెడ్డి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారికి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆయన అంత్యక్రియలు భోలక్‌పూర్‌లోని హిందూశ్మశానవాటికలో నిర్వహించారు.

సదా స్మరణీయుడు 'బుర్రా'

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఏనుగు నర్సింహారెడ్డి తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 15: సమాజవంలో మంచిని పెంచడానికి, మానవతావిలువలను పెంపొందించడానికి బుర్రా లక్ష్మినారాయణ కవిత్వం, కథలు ఎంతో దోహదపడతాయని ప్రముఖ కవి ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు. ప్రముఖ రచయిత బుర్రా లక్ష్మినారాయణ సంస్మరణార్థం పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆత్మీయ సభను నిర్వహించారు. బుర్రా లక్ష్మినారాయణ రచించిన పుస్తకాలు సమీక్ష అనంతరం ఆవిష్కరించారు. డాక్టర్ రూప్‌కుమార్ డబ్బీకార్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ విమర్శకులు ఎం.నారాయణ శర్మ, ప్రముఖ రచయిత కేవీఎస్ వర్మ, బద్దిరాజు ప్రవీణ్‌కుమార్, గుడిపాటి, జయంతి నాగేశ్వరరావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

పాతబస్తీ నాయక్ బుడోఖాన్ కరాటే విద్యార్థులు సత్తా

కుకుట్‌పల్లిలో నిర్వహించిన సౌత్ ఇండియాన్ కరాటే కుంగ్‌ఫూ 2024–చాంపియన్‌షిప్ పోటీల్లో పాతబస్తీ నాయక్ బుడోఖాన్ కరాటే విద్యార్థులు సత్తా చాటారు. పలు విభాగాల్లో ప్రతిభ కనబర్చి విజయం సాధించిన విద్యార్థులకు మోడల్స్‌తో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. కరాటే మాస్టర్ గణేశ్‌నాయక్ విద్యార్థులను అభినందించారు. – చాంద్రాయణగుట్ట

సీవరేజీలైన్లకు మరమ్మతులు

మెహిదీపట్నం డివిజన్ హిల్‌కాలనీలో సోమవారం జలమండలి అధికారులు సీవరేజీలైన్లకు మరమ్మతులను చేపట్టారు. సీవరేజీ లైన్లు నిండి నీరు రోడ్లపై పారుతుండటంతో స్థానికులు జలమండలి అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో డీజీఎం వికాస్ సూచనలతో సోమవారం హిల్‌కాలనీలో సీవరేజీ లైన్లకు మరమ్మతు చేసి సమస్యను పరిష్కరించారు. – మెహిదీపట్నం

బీటీ రోడ్లకు ప్యాచ్ వర్క్

మెహిదీపట్నం జెబాబాగ్‌లో జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం రోడ్ల గుంతలకు బీటీ ప్యాచ్ వర్క్ పనులను చేపట్టారు. గుంతల కారణంగా ఇబ్బందులు కల్గుతున్నట్టు ఫిర్యాదులు అందడంతో అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతు పనులు పూర్తి చేశారు. – మెహిదీపట్నం

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT : AT : HYDERABAD.
O.S. No. 1383 OF 2024
Between:
Tibrewala Sumanlata and Others ... Plaintiffs
And
The Tahasildar and another
To,
All Concerned
... Defendants Defendant No. 2
Whereas, the above named Plaintiffs i.e., Tibrewala Sumanlata, Tibrewala Ashray, Tibrewala Deepen have filed the above Suit to declare the Plaintiffs are the legal heir of Late Tibrewala Pankaj Kumar S/o Tibrewala Prahlad Rai who died on 02-12-2023 before the above Hon'ble Court. The above said case is posted on 10-05-2024 for the objections and claims of All Concerned to appear before the above said Court on 10-05-2024 at 10.30 A.M and to submit objections/claims along with producing all documents if any to before above Hon'ble Court. If no objection/claims received, the Hon'ble Court will be heard and determined in absence all concerned and pass the Order/s as per law.
// BY THE ORDER OF THE COURT/ /
M/s. **Surender Kumar Agarwal**
Advocate # 4-4-101/1, 1ST Floor, Kokkonda Complex, Sultan Bazar, Hyderabad - 500 095 Telangana.
Cell:09391107084